2 లో..




మైత్రిమ్ -జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఫ్రెషర్స్ డే

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 04 సెప్టెంబర్ 2025 పేజీలు : 14






# ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్ పై రైతుల రగడ

అలైన్మెంట్ను మార్చాలని రైతుల డిమాండ్

తహసిల్దార్ కార్యాలయం ముందు భారీ ధర్నా

2 లో..

## యదేచ్ఛగా అక్రమ

# ఇసుక దందా....

వానొచ్చిన వరదొచ్చిన ఆగని అక్రమ ఇసుక రవాణా.....

ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇష్టారాజ్యంతో ఇసుక మాపియా...

నిద్ర అవస్థలో అధికార యంత్రాంగం....

అందిన కాడికి దోచుకుంటున్న అక్రమార్కులు.....

11 లో..



# సాగర్ ప్రాజెక్టు గేట్లను మూసివేసిన అధికారులు

### ప్రాజెక్టుకు స్వల్పంగా తగ్గిన వరద ప్రవాహం

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వరద ప్రవాహం తగ్గడంతో ప్రాజెక్టు అధికారులు సాగర్ క్రస్ట్ గేట్లను బుధవారము మూసివేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులుకాగా ప్రస్తుత నీటిమట్టం586.10 అడుగులుగా ఉన్నది.ప్రాజెక్టు పూరి_స్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 300.8385 టీఎంసీల నీరు ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 10,000 క్యూసెక్కులు ,ఎడమ కాల్వ ద్వారా 5,654 క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 34,307 క్యూసెక్కులు,ఎస్ఎల్బీసీ ద్వారా 2400, క్యూసెక్కులు,వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కుల ు,మొత్తం నీటి విడుదల 52,661క్యూసె క్కులుగా ఉన్నది.శ్రీశైలానికి నీటి వరద వచ్చినట్లయితే సాగర్ ప్రాజెక్టు గేట్లు మరొకసారి తెరుసుకునే అవకాశం ఉంది.



# జిన్నింగ్ మరియు రైస్ మిల్లు యజమానులుతో సమీక్ష సమావేశం



2 లో..



## కెసిఆర్ ను బద్నాం చేయాలనే

# కాంగ్రెస్ కుట్ర

కాంగ్రెస్ వేసిన కాళేశ్వరం కమిషన్ అంతా ట్రాష్

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

2 లో..

# మైత్రిమ్ -జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఫ్రెషర్స్ డే




**భువనగిరి,సెప్టెంబర్ 3**

(ప్రజాజ్యోతి)స్థానిక జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల,భువనగిరి విద్యార్థులు,ఫ్రెషర్స్ డే ను ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిర్వహించారు.మైత్రిమ్ పేరుతో నిర్వహించిన ఫ్రెషర్స్ డే లో విద్యార్థులు,సాంప్ర దాయ అలంకరణలతో కనువిందు చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సింగన బోయిన మల్లేశం కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా.బొజ్జా సూర్య నారాయణ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ ఏ.మణిపాల్ రెడ్డి అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ నవీన్ మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.ప్రిన్సిపాల్ సింగన బోయిన మల్లేశం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు,తమ తమ లక్ష్యాలను ఉన్నంతంగా నిర్దేశించుకుని వాటి సాధనలో ఎప్పుడు కృషి చేయాలని కోరారు.డా.బొజ్జా సూర్య నారాయణ,రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణ తో వినయ విధేయతలతో జాగృతి కళాశాల స్థాయి ని పెంచాలని ఆశించారు.ప్రథమ సంవ త్సరంలో చేరిన విద్యార్థులకు,శుభాకాంక్షలు తెలియచేసారు.తృతీయ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఘనంగా స్వాగతోత్సవ వేడుక నిర్వహించారు.వివిధ నిత్య రీతులను స్టాండ్ అప్ షో మరియు లఘునాటికలను ప్రదర్శించారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య కళలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# కెసిఆర్ ను బద్నాం చేయాలనే కాంగ్రెస్ కుట్ర

## కాంగ్రెస్ వేసిన కాళేశ్వరం కమిషన్ అంతా ట్రాష్

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట సెప్టెంబర్ 3**






తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని బద్నాం చేయాలనే కాంగ్రెస్ కుట్రలు పన్నుతుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. బుధవారం నాడు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ చౌరస్తాలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని అంబేద్కర్ విగ్రహానికి వారు వినతి పత్రం అందజేశారు.
అనంతరం సుభాష్ సెంటర్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అరెస్టు చేసి వారిని పోలీసు స్టేషన్ కి తరలించారు.తదనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు నిలిపిన కేసీఆర్ గారిపై కుట్రలను యావత్ రాష్ట్రం జీర్ణించు కోలేకపోతున్నదని తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ పై సిబిఐ ఎంక్వైరీ వేయడం సిగ్గు చేటని ప్రభుత్వాన్ని విమర్శించారు.కాంగ్రెస్ వేసిన కాళేశ్వరం కమిషన్ అంతా ట్రాష్ అని అన్నారు. నాణ్యమైన విద్యుత్ ఇవ్వకుండా,పంట పెట్టుబడి సాయం అందించకుండా, సకాలంలో ఎరువులు అందించకుండా రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నది కాంగ్రెస్ సర్కార్ కాదా అని దుయ్యబట్టారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోష బోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మందడి సాగర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్, మెట్టు శ్రీనివాసరెడ్డి,ఎస్.కె చాంద్, దోమల సతీష్, వేమవరం సుధీర్ బాబు,సాల్వేర్ అశోక్,ఎండి ఆమీర్, కోళ్ల స్వామి, బందెల యాదయ్య, కన్నెబోయిన బలరాం,జాడ సంతోష్,బత్తుల వెంకన్న, జంగిలి నరసింహ, మల్లేశం,రాము,అల్లయ్య,నరేందర్, శివప్రసాద్, సుధాకర్ రెడ్డి ముక్కామల నరేందర్ , లక్ష్మణ్, శ్రీధర్,అమరేందర్ రెడ్డి,రమేష్,వెంకటేశం,భాస్కర్ గర్దాస్ విక్రమ్, అశోక్, రాఘవరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్ పై రైతుల రగడ

## అలైన్మెంట్ను మార్చాలని రైతుల డిమాండ్

## తహసిల్దార్ కార్యాలయం ముందు భారీ ధర్నా

**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 03, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన త్రిబుల్ ఆర్ రోడ్డు దక్షిణ భాగం అలైన్మెంట్ను మార్చాలని రైతులు డిమాండ్ చేశారు. బుధవారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక, బట్టోని బావి, లింగంవారి గూడెం, కోతులాపురం, గుడిమల్కాపురం, కంకణాలగూడెం, చిమిర్యాల గ్రామాలకు చెందిన త్రిబుల్ ఆర్ రోడ్డు బాధిత రైతులు పెద్ద ఎత్తున తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. కొత్త అలైన్మెంట్ ను రద్దు చేయాలని మా భూములు రోడ్డుకు వెళ్లకుండా చూడాలని డిమాండ్ చేశారు. త్రిబుల్ ఆర్ రోడ్డుపై స్పష్టత ఇవ్వకుండా రైతులను గందరగోళపరుస్తూ సర్వే నెంబర్లను వెబ్సైట్లో పెట్టారని ఆరోపించారు. అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు సురూకంటి శ్రీనివాస్ రెడ్డి, నర్రి నరసింహ, దోనూరు నర్సిరెడ్డి, చిలువేరు అంజయ్య, దొంతగాని పెద్దులు, డోడ యాదిరెడ్డి, రైతు సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# జిన్నింగ్ మరియు రైస్ మిల్లు యజమానులుతో సమీక్ష సమావేశం

**భువనగిరి సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

పత్తి కొనుగోలు, వరి కొనుగోలు కు సంబంధించి బుధవారం కలెక్టరేట్లో కలెక్టర్ సంబంధిత మిల్లర్లు,అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 113193 ఎకరాల్లో పత్తి సాగు చేయగా 90544 క్వింటలు దిగుబడి అంచనా వేయడం జరిగిందని, ఇందుకు తగ్గట్టు గా సజావుగా కొనుగోలు జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. పత్తి కొనుగోలు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 12 జిన్నింగ్ మిల్లులో నుండి, సి.సి.ఐ. ద్వారా ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం కొనుగోలు ప్రారంభమవుతుందన్నారు. సీసీఐకి పత్తి అమ్ముకోవాలంటే ఆధార్ ప్రామాణికత అనేది తప్పనిసరి అని. పత్తి కొనుగోలు చెల్లింపులను ఆధార్ తో అనుసంధానం అయిన బ్యాంకు ఖాతాలో మాత్రమే జమ చేయడం జరుగుతుందని. జిల్లాలో గల అన్ని జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేసి సరిగా ఉండేలా చూడమని కలెక్టర్ ఆదేశించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జీన్నింగ్ మిల్లుల యాజమాన్యం
సరైన జాగ్రత్తలు తీసుకునేలా అగ్నిమాపక శాఖ అధికారి విజిట్ చేసి సూచనలు చేయాలన్నారు.జిన్నింగ్ మిల్లులలో రైతులకు కనీస మౌలిక వసతులైన తాగునీరు, నీడ వంటి సదుపాయాలను కచ్చితంగా కల్పించాలని ఆదేశించారు.జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు జరిపేటప్పుడు టోకెన్ సిస్టం అమలు చేసి క్రమబద్ధీకరించాలని కలెక్టర్ తెలిపారు.వానాకాలం (ఖరీఫ్) - 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వహించాలని,. జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చుడాలన్నారు. ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, డయల్ గ్రెయిన్ క్యాలిబర్ లు, చెక్ పోస్టులు, టోకెన్ ల జారీ, వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్ లు, తదితరాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.హమాలీ లను ముందస్తుగా ఎక్కువమందిని ఉంచాలన్నారు. రైస్ మిల్లర్లు దగ్గర కూడా హమాలీలను ఎక్కువగా పెంచాలన్నారు. లోడింగ్, అన్ లోడింగ్ వద్ద కూడా దగ్గర కూడా త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశం లో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అడిషనల్ డి సి పి లక్ష్మి నారాయణ, అగ్నిమాపక అధికారి మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ అధికారి సబితా, సివిల్ సప్లై అధికారులు రోజా రాణి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకట రమణ, జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణా, జీన్నింగ్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఎక్సైజ్ వాహనాల వేలం ద్వారా 1.04548 రూపాయల ఆదాయం..



తుంగతుర్తి, సెప్టెంబర్ 3, (ప్రజా జ్యోతి):

ఎక్సైజ్ క్రైములలో స్వాధీన పరుచుకున్న పలు వాహనాలకు బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో నిర్వహించిన వేలం పాటలో 1 0,4 548 రూపాయల ఆదాయం వచ్చిందని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిత తెలిపారు. జిల్లా ఎక్సైజ్ ఆదేశాల మేరకు వివిధ ఎక్సైజ్ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాలకు వేలంపాట నిర్వహించినట్లు తెలిపారు. ఇట్టి వేలంపాటలో ఏడు వాహనాలకు గాను ఆరు వాహనాలు వేలం వేసినట్లు తెలిపారు. మొత్తం 60 వేల విలువ గల వాహనాలకు వేలంపాట ద్వారా 88,600 జీఎస్టీ తో కలిపి 1, 04 548 రూపాయలు వచ్చాయని వాటిని చాలా నా రూపంలో జమ చేయడం జరిగిందన్నారు.

# గణేష్ నవరాత్రులు పురస్కరించుకుని అన్నదాతలకు ఘన సత్కారం



ఆలేరు, సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి):

ఆలేరు మున్సిపల్ పరిధిలోని చాముండేశ్వరి వీధిలో చాముండేశ్వరి యువజన సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదానం చేసిన సీస మహేశ్వరి ప్రభాకర్, సీసా శృతిభువనేష్ దంపతులను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అన్నదాతలతో పాటు ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు బేతి రాములు, జింకల రామకృష్ణ యాదవ్‌లకు కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ ఆర్గనైజర్లు పంతం కృష్ణ, సుతారి శ్రీపతి బాబు, పంతం సంతోష్ కుమార్, గాండ్ల సంపత్, జనగాం మహేష్, గాండ్ల శ్రీకాంత్, ఏలుగల పాండు, గాండ్ల వెంకట సాయి, మాడిశెట్టి సాయికుమార్, మణికొండ భాను ప్రసాద్, పంతం సాయి శివనాథ్, సాయిచరణ పాల్గొన్నారు.

# గణేష్ మండపం వద్ద ఘనంగా అన్నదానం కార్యక్రమం



నాగార్జునసాగర్ సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)

వినాయకచవితి నవరాత్రుల సందర్భంగా నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని కొత్త బ్రిడ్జి వద్ద నెలకొల్పబడిన గణేశుడి మండపం వద్ద గణేష్ యూత్ కొత్త బ్రిడ్జి ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవకమిటి సభ్యులు పలువురు మాట్లాడుతూ అన్ని దానల కన్నా అన్నదానం గొప్పదని,ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ తాతరావు,వాల్యానాయక్,పుల్యా,శంకరయ్య,శ్రీను,అరుణ్,కుమార్,ఈశ్వర్,వినోద్,అశోక్,ప్రదీప్,జీవన్,సంతోష్,వెంకటేష్,పందు మరియు కొత్త బ్రిడ్జి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేయండి...

**రాష్ట్ర ముఖ్యమంత్రి, రోడ్లు భవనాల శాఖ మంత్రి, చీఫ్ ఇంజనీర్లకు లేఖ రాసిన...బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నపర్తి జ్ఞాన సుందర్**

**అధ్వానంగా తుంగతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా రోడ్డు**





తుంగతుర్తి, సెప్టెంబర్ 3,(ప్రజా జ్యోతి):

తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ముందు, బస్టాండ్ ఎదురుగా రోడ్డు గుంతలతో ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిని అధ్వానంగా తయారైందని అట్టి రోడ్డును మరమత్తు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నే పర్తి జ్ఞాన సుందర్ మండిపడ్డారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర నరకయాత్ర పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో సైతం ఎక్కడ చూసిన కంకర తేలి గుంతలు పడి బురద మయమైన దారులే కనిపిస్తున్నాయని అన్నారు. ఇక గ్రామాలో తండాల్లో అయితే రోడ్ల పరిస్థితి మరింత దారుణంగా తయారయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ ఎదురుగా గుంతల రోడ్డులో ఎంతోమంది వాహనదారులు ప్రమాదాల గురై ఆస్పత్రి పాలైన సంఘటనను ఎన్నో ఉన్నాయి అని అన్నారు. నాగారం నుండి మద్దిరాల వరకు రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరైనప్పటికీ రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంబేద్కర్ చౌరస్తా నుండి కోర్టు వరకు రోడ్డు అద్వానంగా ఉందని అన్నారు. ఇట్టి రోడ్ల మరమ్మత్తుల కోసం ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ఇంజనీరింగ్ చీఫ్ కు లేఖ రాసినట్లు తెలిపారు. ఈ విషయంపై స్పందించిన రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ అతి త్వరలో ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలని ఉత్తర్వుల ద్వారా ఆదేశించినట్లు తెలిపారు. ఏదేమైనా సాధ్యమైనంత త్వరలో రోడ్లను మరమ్మతులు చేయాలని కోరారు.

# గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కరువు....

తుంగతుర్తి, సెప్టెంబర్ 3,(ప్రజా జ్యోతి):



నిరుపేద విద్యార్థులు చదువుకునే గిరిజన బాలికల గురుకుల పాఠశాలల్లో వసతులు కరువయ్యాయి. పట్టించుకునే వారు లేకపోవడంతో సమస్యలు తిష్టవేశాయని బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... తుంగతుర్తి మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాల/కళాశాల పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని అన్నారు. పాఠశాలలో 600 మంది విద్యార్థులకు నాలుగే మరుగుదొడ్లు ఉండడం గురుకులాల పరిస్థితికి అద్దం పడుతుందని అన్నారు. పాఠశాల ప్రారంభించి నెలలు గడుస్తున్న ఉపాధ్యాయుల కొరత ఉండడం తో విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భ్రత కుట్టుమిటాడుతున్నాయని గురుకులాల విద్యార్థుల పరిస్థితులను చక్కబెట్టి నాథుడే లేడని అన్నారు.

# రేషన్ దుకాణాలు ప్రారంభం

నిడమనూరు,సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి)



:నిడమనూరు మండలంలోని మార్లగడ క్యాంపు ,మారుతివారి గూడెం గ్రామాలల్లో నూతన రేషన్ దుకాణాలను బుధవారం నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకత్ సత్యం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ చేయడం హర్షణీయమన్నారు.లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు . అదేవిధంగా గత రెండు సంవత్సరాలుగా మార్తివారి గూడెం రేషన్ దుకాణం వల్లన గ్రామ ప్రజలు రేషన్ కోసం చాలా ఇబ్బందికి గురైనట్లు తెలుసుకోని స్థానిక ప్రజలకు కోసం యూత్ రాష్ట్ర నాయకులు ఎడవెల్లి వల్లభ్ రెడ్డి నూతన రేషన్ దుకాణం ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండా శ్రీనివాస్ రెడ్డి ,ఉమ్మడి వల్లభరెడ్డి,ముంగి శివమారయ్య , ఉమ్మడి ఆనంద్ రెడ్డి , నాగేశ్వరావు, బట్ట వెంకట్ రెడ్డి ,నరేష్, రేషన్ డీలర్లు సన్నపురెడ్డి శ్రీవిధ,సన్నపురెడ్డి జీవన్ రెడ్డి,గ్రామ పంచాయతీ పెద్దలు అంకతి కృష్ణయ్య ,బుర్రి వెంకన్న, గ్రామ పెద్దలు మారుతి సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, దేవ లక్ష్మారెడ్డి, ముదిరెడ్డి వెంకటరెడ్డి,దోరేపల్లి సూర్య ప్రకాష్, తదితరులు, పాల్గొన్నారు.



# శ్రీనగర్ కాలనీలో ఘనంగా గణేష్ నవరాత్రుల ఉత్సవాలు

## నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదానం పుణ్యకార్యం

## కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు



**కోదాడ టౌన్,సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. బుధవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొన్నా మాజీ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, ఎర్నేని బాబు, కమిటీ సభ్యులు బత్తినేని హనుమంతరావు, భూసాని మల్లారెడ్డి, కొత్త రఘుపతి, ప్రసాద్, భూపతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ప్రసాద్, వీరారెడ్డి, లక్ష్మయ్య, కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా కాదు... బాధ్యతగా ప్రజావాణి నిర్వహించాలి...!

## గతంలో పరిష్కరించిన, మిగిలిన ఫిర్యాదులు డిస్ప్లే చేయాలి

## - ప్రత్యేక ప్రజావాణిలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 03,( ప్రజాజ్యోతి ):**

ప్రజల సమస్యలు తీర్చేందుకు అధికారులందరూ సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ఆర్) కోరారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఏ శాఖకు సంబంధించిన ఫిర్యాదు వచ్చినా అధికారులు నిర్ణీత సమయంలో సమస్యను పరిష్కరించాలని, ఒకవేళ పరిష్కారం కాకపోతే కారణం ఏమిటన్నది ఫిర్యాదుదారుకు క్షుణ్ణంగా తెలపాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే సమయంలో గతంలో వచ్చిన ఫిర్యాదులలో ఎన్ని పరిష్కరించబడినవి, పరిష్కరించపడని ఫిర్యాదులు ఎన్ని అనే అంశాన్ని డిస్ప్లే చేయాలని కోరారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రత్యేక ప్రజావాణికి 285 ఫిర్యాదులు రాగా, వాటిలో 160 పరిష్కారం అయ్యాయని, మిగిలిన 125 పలు అంశాలతో పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే ఇరవై ఒక్క రోజుల్లో సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రజావాణిలో మొత్తం 20 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, ఎంపీడీవో శేషగిరి శర్మ, మున్సిపల్ డిఈ వెంకన్న, తహసిల్దార్ సురేష్ కుమార్, పలు పాల్గొన్నారు.

## మండల స్థాయి ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల ఎఫ్ఎల్ఎన్, టీఎల్ఎం మేళా

**గుండాల సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి) :**

గుండాల మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు టిఎల్ఎం వేళా ఎంఈఓ మన్నే అగ్గి రాముడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా గుండాల మండల ఎస్సై తేజం రెడ్డి ఎంపీడీవో దేవేందర్రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ పాల్గొన్నారు ఎంపీడీవో దేవేందర్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే సమయంలో ఉపయోగించే బోధనోపరికరణములు సులభతరమైనటువంటి ఆకర్షణీయమైన మరియు సృజనాత్మకమైనటువంటి టీఎల్ఎంలను తయారుచేసి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఏ విధంగా విద్యను బోధించాలని ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు ఈ





కార్యక్రమంలో మండలంలోని ప్రతి ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఎఫ్ ఎల్ ఎన్ మండల ఆర్పీలు జంపాల రాజు నరేష్ సీఆర్పీలు దేవనబోయిన లింగయ్య బసవలింగం పాల్గొన్నారు

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

**-మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు**



**మునగాల సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండల కేంద్రంలోని నాయుడు బజారులో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, సామాజిక కార్యకర్త గంధం సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని, అన్నదానమే మహా ధానమని ఆయన అన్నారు. శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడి విగ్రహ దాత వెంకటకృష్ణ దంపతులకు, అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తాటికొండ సురేష్ ,పసు పులేటి గోపి, సెట్టిగిరి, కుందూరు వీరభద్రం సీతారామయ్య, దండు మురళి, మహేష్, కాసర్ల రంగన్న, కాసర్ల అంజయ్య, మున్నూరు కాపు పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఘనపతి నవరాత్రి ఉత్సవాలు



**పాలక వీడు, సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం కల్మెట్ తండా గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల లో భాగంగా బుధవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కేళవత్ మధు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు,మాజీ జెడ్పీ టి సి బుజ్జి మోతీలాల్,డెక్కన్ సిమెంట్స్ సి జి యం నాగమల్లేశ్వరరావు లు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు,పరిసర గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో విజయవంతం చేశారు.

## నేడు ఆలేరులో జర్నలిస్టు జూకంటి అనిల్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక సేవా కార్యక్రమాలు



ఆలేరు, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):యాదాద్రి భువనగిరి జిల్లా టియుడబ్ల్యూజే హెచ్ -143 అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు జూకంటి అనిల్ జన్మదినం పురస్కరించుకొని ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన అభిమానులు గురువారం ఒక ప్రకటన విలేకరులకు తెలిపారు. ఆయన స్వగ్రామైన టంగుటూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పండ్లు పంపిణీ చేయనున్నారు. టంగుటూరు గ్రామంలో ఆయన సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.

# సమస్యలు పరిష్కరించాలంటూ...! జిపి కార్మికుల ధర్నా



దామరచర్ల, సెప్టెంబర్ 03,( ప్రజాజ్యోతి ): దామచర్ల మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట బుధవారం సిఐటియు అనుబంధ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జరిగిన ఈ కార్యక్రమాలలో సిఐటియు మండల కార్యదర్శి బైరం దయానంద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ కు ఎన్నో ఏళ్ల తరబడి పనిచేస్తున్న వారికి పర్మనెంట్ చేయలేదని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ, వారికి గుర్తింపు కార్డు ఇచ్చి కార్మికులుగా గుర్తించాలని కోరారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా వారిని పట్టించుకునే నాధుడే లేకపోవడం దురదృష్ట కరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులంతా నిరుపేదలని రేవంత్ రెడ్డి హయాంలో నైనా వారికి న్యాయం చేస్తారని కోరుకుంటున్నా మన్నారు. విష జ్వరాలు ప్రబులుతున్న ప్రస్తుత సమయంలో కార్మికులకు మాస్కులు, డ్రెస్ లు, సబ్బులు, అన్ని రక్షణ చర్యలు కల్పించాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎండి జైరుద్దీన్, అంకెపాక సైదులు, పాత్లోత్ విజయ్ కుమార్, ఏం సైదులు, గుండు సైదులు, శ్రీరాములు, సుందరమ్మ పాల్గొన్నారు.

# రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన ఉత్తమ్ దంపతులు

మొగలాయికోట మాజీ సర్పంచ్ లింగా రాఘవరెడ్డి

అనంతగిరి, సెప్టెంబర్ 3 ప్రజాజ్యోతి: ఉన్నత ఆశయంతో నిర్మించతలపెట్టిన రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకంతో ఎంతోమంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిలకు రైతుల పక్షాన మొగలాయికోట మాజీ సర్పంచ్ లింగ రాఘవరెడ్డి ఓ ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. 54 కోట్ల వ్యయంతో



మంగళవారం రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకం శంకుస్థాపనతో అనంతగిరి మండల అన్నదాతల కలల సహకారం అవుతున్నందుకు హర్షం వ్యక్తం చేస్తు, సంబురాలు చేసుకుంటున్నారనీ అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంకల్పం, కృషిని అన్ని వర్గాలు పొగుడుతున్నాయని, సంతోషంతో ఉత్తమ్ దంపతులకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ ద్వారా అనంతగిరి మండలంలోని 7 గ్రామాలలో సుమారు 5000 ఎకరాలు, కోదాడ మండలంలోని 3 గ్రామాల పరిధిలో 1781 ఎకరాలు మొత్తం 5000 ఎకరాలు తీవ్రకరవు వచ్చిన పాలేరు వాగు నుండి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకురావడం వెనక స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కృషి ఎంతో ఉందని అన్నారు. రైతుల పక్షాన ఉత్తమ్ దంపతులు చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమాలతో ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు.

# అవంతిపురంలో ఘనంగా మహా అన్నధాన కార్యక్రమం





మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం కొండపై కొలువుదీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని వరసిద్ది వినాయక దేవాలయంలో ఏర్పాటుచేసిన 18వ, గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పేద పండితుడు రాధాకృష్ణ పర్యవేక్షణ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు గుమ్మడి చిన్న సోమయ్య దంపతుల ఆధ్వర్యంలో చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి మిర్యాలగూడ తహసిల్దార్ సురేష్ కుమార్, రూరల్ సీఐ పి. నాగ దుర్గాప్రసాద్, ఎస్సై ఎం లక్ష్మయ్య, ఆర్ ఐ బి.సత్యనారాయణ, ఠాకూర్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, కమిటీ సభ్యులు పోలిశెట్టి వీరయ్య, లింగంపల్లి రవి, నాగటి సుధీర్ బాబు, లింగంపల్లి లక్ష్మణ్, గుమ్మడల్లి భరత్, కుర్ర రామస్వామి, షేక్ రహీం, చిట్యాల సైదులు, గుంజ శ్రీను, చెదుర్ల సాగర్, కిషోర్, అరవింద్ అభిలాష్, చిమట పెద్ద మదార్, ఉప్పతల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సిఎల్పీ నేత అంజి రెడ్డికి ఘన నివాళి

హాలియా, సెప్టెంబర్3(ప్రజా జ్యోతి) : మండలంలోని రామడుగు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మండడి సుధాకర్ రెడ్డి తండ్రి అంజిరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం కన్నుమూశారు. మృతి వార్త తెలిసిన వెంటనే మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి కుటుంబానికి చేరుకొని ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దలు, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాసులు, చేరుపల్లి ముత్యాలు, నిమ్మల లక్ష్మారెడ్డి, నకిరేకంటి సైదులు మాదిగ, చవ్వాకుల రాజు, ఒట్టి కోటి శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రసాద్ నాయక్, సైదిరెడ్డి, భిక్షం రెడ్డి, యాదయ్య, వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి, రమేష్ తదితరులు ఉన్నారు.

# బూర శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి): బూర శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపకార్థం తాళ్లగడ్డ పాత డీఎస్పీ ఆఫీస్ సందులో గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా సిద్ది వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని



అనారోగ్యానికి గురైన పేద ప్రజలకు యువ డాక్టర్ బూర శివ కుమార్ గౌడ్ నిర్వహణలో ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు నాయకులు అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు పేద ప్రజలకు వైద్యం ఖరీదైంది కాబట్టి అన్ని రకాల అనారోగ్య సమస్యలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కక్కిరేణి నాగయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు శనగాని రాంబాబు గౌడ్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కక్కిరేణి సత్యనారాయణ, బూర వెంకన్న, డాక్టర్లు అయిత గోని సందీప్, వట్టి కొండ త్రినాథ్, శ్రీ ప్రియ సిద్ది వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు బూర వంశీ, రాపర్తి శ్రీకాంత్ కక్కిరేని శివ సంకీర్త్, బైరు మణిదీప్, వీరమను, నర్సింగ్ సందీప్, కక్కిరేణి దేవేందర్, పర్వతపు గణేష్, విజయ్ భాస్కర్, నవీన్, వెంకటేష్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# డెక్కన్ సిమెంట్ కర్మాగారంలో వనమహోత్సవం

**పాలక వీడు, సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి):**



సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం రావిపాడు గ్రామపంచాయతీ పరిధిలో గల డెక్కన్ సిమెంట్ లిమిటెడ్ కర్మాగారం మూడవ సున్నపురాయి గని ఆవరణలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి. సీతారాం, సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాస్ రాజు,సి జి ఎం ఎస్. నాగమల్లేశ్వరరావు, మైన్స్ జి ఎం కళ్యాణ్ చక్రవర్తి, సంయుక్తంగా తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సీతారాం మాట్లాడుతూ మనం, మన రాబోవుతరాలు మనుగడ సాగించాలంటే తప్పనిసరిగా వాతావరణంలో కాలుష్యాన్ని అరికట్టాలి. అది మొక్కలు నాటటంతోనే సాధ్యం అవుతుందని,నాటిన మొక్కలు పెద్ద వృక్షాలుగా ఎదిగే వరకు పూర్తిస్థాయిలో రక్షించుకోంటేనే మనం కాలుష్యాన్ని అరికట్టగలమనే సందేశాన్నిస్తూ.. డెక్కన్ సిమెంట్ కర్మాగారం తన అంచనాలను మించి వనసంరక్షణ పూర్తి స్థాయిలో బాధ్యతయుతంగా నిర్వహించినదని కర్మాగారం పరిసరాలు అన్ని పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగి ఉండటం గమనించానని, నాకు చాలా సంతోషాన్ని కలిగించిందని, హర్షంవ్యక్తం చేశారు.ఇట్టికార్యక్రమంలో వివిధ శాఖల అధిపతులు, సిబ్బంది, కార్మికులు, డి సి ఎల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ అధిక మొత్తంలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## 45 వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి):**

విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని 45 వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. 45 వార్డులో 6 వ వార్షికోత్సవం సందర్భంగా వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. గణేష్ నవరాత్రులను అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు బీరెల్లి శేషిరెడ్డి,తండు మహేష్,పిల్లుట్ల రవి,సామ నవీన్ రెడ్డి, మధు,చిలకమర్రి మహేష్,అర్రూరి నరేష్,సుధాకర్,డాక్టర్ తన్నీరు ప్రసాద్,డాక్టర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ప్రాజెక్టు ఈ ఈ గా సీతారాం పదవి బాధ్యతలు

## సాలువాతో ఘనంగా సన్మానించిన ప్రాజెక్టు సిబ్బంది

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా సీతారాం బుధవారము పదవి బాధ్యతలు చేపట్టారు,ఇప్పటివరకు నాగార్జునసాగర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ నా మల్లికార్జున రావు, సూపరెడ్డెంట్ ఇంజనీర్ గా పదోన్నతి పొందడంతో ఇక్కడ ఈఈ పదవి ఖాళీగా ఉండడంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మిర్యాలగూడ లో విధులు నిర్వహిస్తూ,బదిలీపై సాగర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా సీతారాం పదవి బాధ్యతలు చేపట్టారు,ఈ సందర్భంగా సాగర్ ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది,ఈ ఈ,సీతారాం కు సాలువతో ఘనంగా సన్మానించారు అనంతరం పూల బొకేతో స్వాగతం పలికారు,ఈ సందర్భంగా ఈ ఈ మాట్లాడుతూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు పదవి బాధ్య తలు స్వీకరించడం చాలా సంతోషకరమని అన్నారు, బాధ్యతలు అప్పగించిన ఉన్నత అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు. తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.





# నవరాత్రుల సందర్భంగా అన్నదానం పుణ్యకార్యం

**కోదాడ మాజీ ఎమ్మెల్యేలు వేనేపల్లి చందర్ రావు బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):**





గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యేలు వేనేపల్లి చందర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్ లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని కాన్వాసింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని వేరువేరుగా తమ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ప్రారంభించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. అన్నదానం సందర్భంగా కమిటీ సభ్యులు స్వామివారి లడ్డూను వేలంపాట వేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ, మధుసూదన్, మాజీ ఎంపీపీ చింతా కవితా రెడ్డి, గట్ల కోటేశ్వరరావు, అసోసియేషన్ అధ్యక్షులు అర్వపల్లి హనుమంతరావు, ఉపాధ్యక్షులు చాప గోవిందరావు, ప్రధాన కార్యదర్శి గడ్డం రాంబాబు, సహాయ కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాసరావు, కోశాధికారి సముద్రాల బద్రిష్, బొడ్ల నాగేశ్వరరావు, ఆగిర్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ హుండి ఆదాయం రూ. 11లక్షలు38వేల 210

నిడమానూరు, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి) :తుమ్మడం కోట మైసమ్మ ఆలయంలో అమ్మవారికి హుండీల ద్వారా రూ. 11.38,210 లక్షల నగదుతో పాటు బంగారు, వెండి కానుకలు వచ్చినట్లు ఆలయ ఈవో నవీన్ తెలిపారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.భాస్కర్ పర్యవేక్షణలో బుధవారం ఆలయ ముఖ మండపంలో హుండీలను తెరిచి భక్తులు సమర్పించిన నగదు లెక్కించి బంగారు, వెండి కానుకలను మూటగా కట్టి తిరిగి హుండీలోనే వేశారు. 5నెలల2రోజుల వరకు భక్తులు రోజుల పాటు భక్తులు కానుకలు సమర్పించిన మొత్తం నాలుగు హుండీలు తెరిచి లెక్కించారు. 'కోట మైసమ్మ' అమ్మవారి ఆలయానికి నోట్స్ రు.10,97,820,కయిన్స్ రు.40,390రూ. మొత్తం 11,38,210 నగదు తో పాటు కానుకలు వచ్చాయి. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆంజనేయులు, పూజారి సిహెచ్ పద్మ, పుష్ప, స్వాతి, జూనియర్ అసిస్టెంట్ విఠలేశ్వర్, రమణయ్య , వెంకట్ రాజు, శ్రీనివాస్, కోటయ్య, నల్లగొండ ధరణి సేవా సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# అన్నదానానికి మించిన దానం మరోకటి లేదు

**– బిఆర్ఎస్ పార్టీ నాయకులు బూడిద యుగేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి**

**– మాజీ సర్పంచ్ బూడిద లక్ష్మమ్మ – లక్ష్మారెడ్డిల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం**

**చౌటుప్పల్, సెప్టెంబర్ 3( ప్రజా జ్యోతి )**

అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు బూడిద యుగేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డిలు అన్నారు. బుధవారం చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం లో ప్రతిభ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద తమ తల్లి మాజీ సర్పంచ్ బూడిద లక్ష్మమ్మ – లక్ష్మారెడ్డిల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమని ఏర్పాటు చేసి వారు ప్రారంభించారు. అంతకు ముందు ప్రతిభ యూత్ అసోసియేషన్ వినాయక కమిటీ నిర్వాహకులు బూడిద యుగంధర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి కు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం వినాయక మండపంలో గణనాథులకు వారు ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.. యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడం తోపాటు సేవా దృక్పథం అలవడుతుందని గ్రామాలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుం దన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బూడిద మోహన్ రెడ్డి, బూడిద సుదర్శన్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సురకంటి శ్రీనివాస్ రెడ్డి, దోనూరు జంగారెడ్డి, ఏచూరి నరసింహ, చింతకింది మహేష్, బొమ్మ రాములు,తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కొరతను తక్షణమే పరిష్కరించాలి

## -డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ డిమాండ్



**మునగాల సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి):-**

రాష్ట్రంలో నెలకొన్న యూరియా సమస్యను తక్షణమే పరిష్కరించి రైతాంగానికి న్యాయం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, తాడువాయి వ్యవసాయ సహకార ప్రాథమిక సొసైటీ ముందు యూరియా కోసం లైన్ లో నిలబడి ఉన్న రైతులను కలిసి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కోసం రోజుల తరబడి సహకార సొసైటీల ముందు లైన్లో నిలబడుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. యూరియా కోసం రైతులు ఉదయం నుండి రాత్రి వరకు లైన్లో నిలబడుతూ పడిగాపులు కాస్తూ చెప్పులు,సెల్ ఫోన్లు వస్తువులు పెట్టి అక్కడే పడిగాపులు కాస్తున్న వారికి సరిపడా యూరియాను అందించలేకపోతున్నారని అన్నారు.తాడువాయి సొసైటీ పరిధిలో 13 గ్రామాల రైతులు యూరియా కోసం ఎదురు చూస్తుంటే రోజుకు రెండు వందలబస్తాల యూరియా వస్తే అందరికీ ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. వ్యవసాయ అధికారులు ముందస్తు అంచనాలు వేసి సొసైటీలకు యూరియాను పంపిణీ చేయడం లో పూర్తి నిర్లక్ష్యం ఉందని ఆయన అన్నారు.వ్యవసాయ సీజన్ లో సకాలంలో యూరియా అందకపోవడం వలన పంటలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు.వరి పత్తి వేపుగా పెరగాలంటే యూరియా తప్పని సరి పరిస్థితుల్లో అవసరం ఉంటే సకాలంలో అందించకపోవడం వల్ల పంటలు దెబ్బ తినే ప్రమాదం ఉందని అన్నారు. గత అనేక రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అన్నారు. యూరియా సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలనీ రాష్ట్రానికి రావలసిన తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల యూరియా తక్షణమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి సకాలంలో యూరియాని అందించి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కేంద్ర మంత్రులు బాధ్యతారహితంగా వ్యవహరించకుండా రైతుల పక్షాననిలబడాలన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలకు రైతాంగం సమస్యలు పట్టకుండా రాజకీయాలకు పరిమితమైతున్నారనీ అన్నారు.కేంద్ర మంత్రులు యూరియాను రాష్ట్రానికి తెప్పించాల్సింది పోయి రాష్ట్ర ప్రభుత్వం మీద విమర్శ చేయడం తగదని అన్నారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతను నివారించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు షేక్ సైదా రైతులు మాతంగి పుల్లయ్య పాపారావు శివరామకృష్ణ వెంకన్న బాలకృష్ణ సైదులు రైతులు పాల్గొన్నారు.

# ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్

**- నిర్వహణ ఏర్పాట్లు, సమన్వయం చేసుకోవాలి**

**- సమావేశంలో జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష**



**రామన్నపేట, సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి**

ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా, పరిష్కార మార్గం చూపాలని రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిరహించారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయం తో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవినాష్, రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, మోత్కూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, రామన్నపేట, వలిగొండ, అడ్డగుడూరు ఎస్ఐ లు నాగరాజు, యుగేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల ధర్నా

**గరిడేపల్లి,సెప్టెంబర్ 03,(ప్రజా జ్యోతి):**

గ్రీన్‌ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని పంచాయతీ కార్మికులు ధర్నా బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు ఎస్ కే యాకూబ్, పంచాయతీ వర్కర్స్ సంఘం అధ్యక్షుడు కొండ సైదులు మాట్లాడుతూ కార్మికులకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయడం లేదని,గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 26,000 అందించాలని కోరారు.కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి,ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ప్రమాదంలో చనిపోతే వారి కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,20 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందించాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం ఎంపీడీవో, ఎంపీఓలకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు సైదులు, మహేష్,వీరబాబు,దోసపాటి రాజు,వెంకన్న,గోపాలకృష్ణ, బాలకృష్ణ,నరసయ్య,రామమ్మ, ముత్తయ్య,వీరయ్య,వెంకన్న, పరమేష్,మామిడి గోపి,శ్రవణ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు విద్యార్థులకు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయి

## -ఎస్ జి ఎఫ్ క్రీడలను ప్రారంభించిన ఎంపీడీవో, ఎంఈఓ

**మునగాల సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):-**



మునగాల మండలం కలకోవా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ క్రీడలను మునగాల మండల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ,మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభకులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు శారీరక మానసిక ఉల్లాసాన్ని,, ఉత్తేజాన్ని శారీరక దృఢత్వాన్ని ,క్రమశిక్షణను అలవర్చుకునేటట్లు దోహదం చేస్తాయని, క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ రానున్న రోజుల్లో మరెన్నో రకాల క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలుకోవా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజరాం, క్రీడల ప్రధాన నిర్వాహకులు వీరబాబు ,ఏఏపిసి చైర్మన్ పనస లక్ష్మి శంకర్, మాజీ సర్పంచ్ చిర్ర శ్రీనివాస్, సిపిఎం నాయకులు మండవ వెంకటాద్రి, మండవ వీరబాబు, కాంగ్రెస్ నాయకులు మండల చంద్రయ్య, గెజిటెడ్ హెడ్మాస్టర్లు మైనం శోభన్ బాబు, కొల్లు శ్రీనివాస్, పందిరి నర్సిరెడ్డి ,పీఈటీలు కళ్యాణ్ ,కవిత, గోవిందరెడ్డి ,పాషా, నాగేశ్వరరావు,గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



# యాదవ సంఘం విఘ్నేశ్వరుని వద్ద అన్నదాన కార్యక్రమం

**అన్నదాత గోగు పద్మ సత్తయ్య యాదవ్ మాజీ ఎంపీటీసీ**



**రామన్నపేట సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని వద్ద బోగారం మాజీ ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య యాదవ్ వాళ్ళ కుమారులచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ అంతటి పద్మా రమేష్ గౌడ్ హాజరై భక్తులకు వడ్డన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కుల పెద్దలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## వినాయక నిమర్జన ఘాట్ పరిశీలించిన అధికారులు

**వలిగొండ సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలకేంద్రంలోని అక్కా చెల్లెళ్ళ చెరువు వద్ద ఏర్పాటుచేసిన వినాయక నిమర్జన ఘాట్ ను స్థానిక అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భముగా విద్యుత్ దీపాలు, క్రేను, బారికేడ్లు, మంచినీటి వసతి, వైద్య సదుపాయం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేపట్టారు.నిమజ్జనానికి ఎలాంటి సమస్యలు చోటు చేసుకోకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, ఎస్సై యూగందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**నిడమనూరు, సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి):**



శారీరక, మానసిక ఎదుగుదలతో పాటు వివిధ క్రీడాంశాల్లో తమలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడే క్రీడలకు ప్రాధాన్యతని ఇచ్చి చదువుతోపాటు వాటిల్లో కూడా రాణించాలని తహశీల్దార్ జంగాల కృష్ణయ్య, మార్కెట్ చైర్మన్ అంకతిసత్యంలు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అన్ని యాజమాన్యాల పరిధిలోని బాల బాలికలకు అండర్ 14, 17 విభాగాలలో నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాల్లో నిర్వహించిన క్రీడల సందర్భంగా తహశీల్దార్ జంగాల కృష్ణయ్య, మార్కెట్ చైర్మన్ అంకతిసత్యంలు ఎస్ఐ సురేష్ లు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే బాల, బాలికలు శారీరధారుఢ్యం, స్నేహ సంబంధాల పెంపులో భాగంగా వివిధ క్రీడాంశాలలో పలు మెళుకువలు నేర్చుకుని తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలుగులోకి తీసుకొచ్చే ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండల స్థాయిలో వివిధ విభాగాలలో ఎంపికైన జట్లు నియోజకవర్గ స్థాయి క్రీడల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో నిడమానూరు ఎంఈఓ రావూరి వెంకన్న నాయక్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌతమ్, పిడిలు లచ్చయ్య, నాగమణి,షరీఫ్,పిఈటి గిరి, నాగమణి, శ్రీనివాస్,రవిందర్, అశ్విన్ కుమార్,కంచి సైదయ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన ప్రాజెక్ట్ అధికారులు



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారులు,బుధవారము హిల్ కాలనీ లో ఎమ్మెల్యే నివాసంలో సాగర్ ప్రాజెక్టు సూపరిడెంట్ ఇంజనీర్ మల్లికార్జునరావు ,నూతనంగా ప్రాజెక్టు ఈఈ గా,పదవి బాధ్యతలు చేపట్టిన,సీతారాం,తో నాగార్జునసా గర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి,ని మర్యాదపూర్వకంగా కలిశారు,అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి పూల బొకేతో అందించారు,ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో నల్గొండ జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్,కర్నాటి లింగారెడ్డి, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# విద్యా కమిషన్ సభ్యులు ప్రభుత్వ పాఠశాల ఆకస్మికతనికి

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 3 ( ప్రజా జ్యోతి):తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ నీ ఆకస్మికంగా సందర్శించారు.



ఆయన పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు భవిష్యత్తు జీవితంలో విజయం సాధించడానికి విద్యార్థి జీవితాన్ని ఎలా పునాది చేసుకోవాలో తెలియజేస్తూ వారు విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా ప్రసంగించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కెట్పల్లి టీచర్స్ బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. దీనిని అందరూ అనుసరించాలని చెప్పారు. ఈ పాఠశాలలో విద్యార్థులు చాలా క్రమశిక్షణగా ఉన్నారని, ఇది తనకు ఆచార్యాన్ని కలిగించిందని చార్కొండ వెంకటేష్ గారు అన్నారు. ఆ తర్వాత నార్కెట్పల్లి మండల స్థాయిలో ప్రధాన ఉపాధ్యాయులకు ఇవ్వబడుతున్న స్వచ్ఛ విద్యాలయ హరిత విద్యాలయ' ఓరియంటేషన్ హాల్ ను సందర్శించి ప్రధాన ఉపాధ్యాయులతో ముచ్చటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీచర్స్ కోసం ఇప్పటికీ చాలా చేసిందని, బదిలీలు, పదోన్నతులు, నూతన టీచర్స్ రిక్రూట్మెంట్ ద్వారా టీచర్లను ప్రభుత్వం సంతృప్తి పరిచిందని, ఇక టీచర్స్ బాగా పనిచేసే ప్రభుత్వ బడులకు వచ్చే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు. నార్కెట్పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను భవిష్యత్తులో తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా మార్చేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలను సమర్పిస్తా నాని ఆయన తెలియజేశారు.

# బజరంగ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**అడ్డగుడూర్ సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి ప్రతినిధి)**



మండల పరిధిలో చిర్రగూడూరు గ్రామానికి చెందిన బజరంగ యూత్ ఆధ్వర్యంలో సభ్యులు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలోని ప్రజలందరూ వినాయకుని ఆశీస్సులు అందుకుని అన్నప్రసాద్ స్వీకరించి అన్నదానం చేసిన వ్యక్తులకు వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఆ గణేష్ ని ఆశీస్సులు ఉండాలని కమిటీ సభ్యులు అందరూ ప్రత్యేకంగా పూజ నిర్వహించినట్లు తెలిపారు చిర్రగూడూరు గ్రామంలోని ప్రజలు,రైతులందరూ పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు అన్నదానం కార్యక్రమం నిర్వహించిన బజరంగ్ యూత్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి అన్నదానం దాతలకు బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో సాల్వాతో చిరు సన్మానం చేయడం జరిగింది తదనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూఅన్ని దానాల కన్నాఅన్నదానం మిన్నమానవసేవే మాధవసేవ అన్నట్టుగా సంవత్సరానికి ఒక్కసారైనా ఈ సేవ చేయడంలో మాకుసంతృప్తి కలుగుతుందని అన్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు చిత్తలూరినరసయ్య, చిత్తలూరి సోమనారాయణ, చిత్తలూరి సోమలు,చిత్తలూరి సోమశేఖర్, కొండ బయన్న, చిత్తలూరి సుధాకర్, చిత్తలూరి శంభు లింగం, చిత్తలూరి సోమరసయ్య, చిత్తలూరి కృష్ణ,చిత్తలూరి రాము,వినాయక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని మండపాల వద్ద అన్నదానాలు

నాంపల్లి,సెప్టెంబర్,03(ప్రజా జ్యోతి):వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సందర్భంగా బుధవారం నాంపల్లి మండల కేంద్రంలోని నెమిళ్ళగూడెంలో భక్తులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నైవేద్యం, పాయసం, గుగ్గిళ్ళు, పులిహోర సమర్పించారు. భక్తులు తమ కోరికలు నెరవేర్చాలని గణనాథుని వేడుకుని స్వామివారికి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం శీలం వెంకటమ్మ - మోహన్ రెడ్డి, నారెడ్డి అరుణమ్మ- బిక్షం రెడ్డి కుటుంబ సభ్యులు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు, ప్రజలు ఆటపాటలు కోలాటాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ మంజుల నారాయణరెడ్డి, ఎరెడ్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జ్ఞాన్ రెడ్డి, నారెడ్డి హేమలత మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పలుసం మైసయ్య ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**వలిగొండ సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలకేంద్రానికి చెందిన ఈనాడు పత్రిక విలేకరి పలుసం మైసయ్య ఇటీవల గుండెపోటుతో శస్త్ర శికిత్స అయి అనారోగ్యానికి గురి కావడంతో బుధవారం మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి బాధితుని ఇంటికీ వెళ్లి పరామర్శించారు. ఆయనతో పాటు సురకంటి వెంకట్ రెడ్డి, పనుమటి మమతా నరేందర్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, మొగుళ్ళ శ్రీనివాస్, పలుసం రమేష్, కాసుల కృష్ణ, పైళ్ల నర్సిరెడ్డి, అఫ్రోజ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కరువు....

**తుంగతుర్తి, సెప్టెంబర్ 3,(ప్రజా జ్యోతి):**



నిరుపేద విద్యార్థులు చదువుకునే గిరిజన బాలికల గురుకుల పాఠశాలల్లో వసతులు కరువయ్యాయి. పట్టించుకునే వారు లేకపోవడంతో సమస్యలు తిష్టవేశాయనీ బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... తుంగతుర్తి మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాల/కళాశాల పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని అన్నారు. పాఠశాలలో 600 మంది విద్యార్థులకు నాలుగే మరుగుదొడ్లు ఉండడం గురుకులాల పరిస్థితికి అద్దం పడుతుందని అన్నారు. పాఠశాల ప్రారంభించి చదువులకు ఆటంకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# బోర్డులు తొలగించి మరీ ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారంటూ...! ప్రజావాణిలో సామాజిక కార్యకర్త కొండలు ఫిర్యాదు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 03,( ప్రజాజ్యోతి ):**



మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ మలోని అన్యాక్రాంతమైన ప్రభుత్వ సీలింగ్ భూమిని (మల్లె తోట ), ఇందిరమ్మ కాలనీకి ఆనుకొని ఉన్న చిన్న చెరువు స్థలాన్ని,ఇందిరమ్మ కాలనీ వాటర్ ట్యాంక్ కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలం కబ్జాల పాలైన భూమిని తిరిగి స్వాధీన పరచుకోవాలని బుధవారం స్థానిక మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలంలో నిర్వహించిన ప్రజావాణి లో స్థానిక ఎమ్మెల్యే బి ఎల్ ఆర్,సబ్ కలెక్టర్ లకు ఫిర్యాదు చేశాడు సామజిక కార్యకర్త చిలుముల కొండలు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ కోసం 2009లో సర్వేనెంబర్ 60,61 లో ఎ. 3.04 ఎకరాల భూమిని రైతుల దగ్గర నుండి డబ్బులు చెల్లించి అప్పటి ప్రభుత్వ అధికారులు స్వాధీన పరచుకొని ఇందిరమ్మ కాలనీ కోసం కేటాయించడం జరిగింది. కాలనీ నిర్మాణ అనంతరం మిగిలి ఉన్న కొంత భూమిని కొందరు కబ్జాదారులు అమాయక ప్రజలను నమ్మించి, మోసం చేసి ఒక గుంట స్థలానికి 6 నుండి 8 లక్షల వరకు అట్టి భూమిని అమ్మడం జరిగింది. ఈ విషయంపై గతంలో స్థానికులు ఇచ్చినఫిర్యాదు మేరకు స్థానిక ఆర్డిఓ, తహసిల్దార్ లు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి వాటిలో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించడం జరిగిందన్నారు.అప్పటి నుండి తరచుగా ప్రభుత్వ అధికారుల స్థానచలనం జరుగుతుండడంతో ఇదే అదునుగా దాని మీద కన్నేసిన కబ్జాదారులు తిరిగి మళ్లీ యేదేచ్ఛగా అమ్మకాలు,అక్రమ నిర్మాణాలు చేబట్టి వాటికి మున్సిపల్ డోర్ నెంబర్లు తీసుకొని కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు.తిరిగి 2025లో మళ్లీ స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులతో ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి, బోర్డులను పెట్టడం జరిగిందన్నారు.అయినను అధికారులు పెట్టిన బోర్డుల ను సైతం దౌర్జన్యంగా తొలగించి అధికారులను బేఖాతరు చేస్తూ మళ్లీ తిరిగి అక్రమ కట్టడాలను చేపట్టడం జరుగుతుందన్నారు. కానీ ఇప్పటివరకు కబ్జాదారులపైన ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదు చేశాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమణ కు గురైన ప్రభుత్వ భూమిని తిరిగి ప్రభుత్వ అధీనంలో ఉంచుకొని ప్రభుత్వ కార్యాలయాలకు అలాగే మరే ఇతర ప్రజా ప్రయో జనం కోసం ఉపయోగించు కోవాలని కోరాడు. దీనిపై స్పందించిన సబ్ కలెక్టర్ తిరిగి పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.


# ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం

## కొండ్రపోల్ లో నూతన రేషన్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 03,( ప్రజాజ్యోతి ):**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుందన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). బుధవారం దామరచర్ల మండలంలోని కొండ్రపోల్ గ్రామంలో నూతన రేషన్ షాపును ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం, రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ లాంటి సంక్షేమ పథకాలు అందించి ప్రజా ప్రభుత్వం గా పేద ప్రజల మన్నన పొందుతుందని అన్నారు. దాదాపు 16 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాక,ప్రజలు ఇబ్బంది పడకుండా డివిజన్ వ్యాప్తంగా 33 నూతన రేషన్ షాపులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




# విద్యుత్ అంతరాయం

**అనంతగిరి, సెప్టెంబర్ 3 ప్రజాజ్యోతి:**

అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ సబ్ స్టేషన్ లో 11 కెవి బొజ్జ గూడెం ఫీడర్ మీద చెట్టు కొమ్మలు తొలగించే కార్యక్రమం గురించి సెప్టెంబర్ 4 వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు బొజ్జగూడెం తండ గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కావున ప్రజలందరూ సహకరించగలరని అనంతగిరి ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజల భద్రత మా బాధ్యత నాగారం పోలీసులు భరోసా




**నాగారం సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామపంచాయతీ పరిధిలో వినాయకుని మండపం దగ్గర నాగారం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ భగవాన్ ఆధ్వర్యంలో బుధవారం పోలీస్ భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుని ప్రతిష్టించిన నిర్వాహక కమిటిని అక్కడికి వచ్చిన ప్రజలను ఉద్దేశించి స్థానిక ఏఎస్ఐ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వ్యవస్థ పహరా కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఎదురైనా వెనకాడకుండా మాకు సమాచారం అందించాలని, మేము ఎల్లప్పుడూ మీకోసం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలు ఘణనీయంగా తగ్గుతాయని సూచించారు. యువత మతపదార్థాలకు దూరంగా ఉండాలని తెలియ చేశారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్న పరిష్కరించడం మాకు కర్తవ్యం అని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం లేకపోతే ఫలితం ఉండదని స్పష్టం చేశారు. మాతో కలిసి ముందుకు రండి, మీ భద్రతను కాపాడటం మా బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, యువకుల పాల్గొన్నారు.

## భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి- వరకాంతం జంగారెడ్డి

చౌటుప్పల్, సెప్టెంబర్3 ( ప్రజాజ్యోతి ) ప్రతీ ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని శ్రీ ఆది మహావిష్ణు దేవాలయం కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి అన్నారు. వినాయక చవితి పురస్కరించుకొని దేవలమ్మ నాగారంలో ప్రతిభ యూత్ అసోసియేషన్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద బుధవారం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పన్నాల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురుగు గౌడ్ తో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దేవుడి పట్ల విశ్వాసం కలిగి, తోటివారికి తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా వరకాంతం జంగారెడ్డి,పన్నాల రాజు రెడ్డి, సురుగు శ్రీనివాస్ గౌడ్ లతో పాటు పలువురు అతిథులను ప్రతిభ యూత్ అసోసియేషన్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు శాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రతిభ యూత్ అసోసియేషన్ వినాయక కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# వినాయక మండపాల దగ్గరి అన్నదాన కార్యక్రమాలు



**చింతపల్లి సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి)**

చింతపల్లి మండలంలోని వినాయక మండపాల దగ్గర భక్తులు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు .చింతపల్లి మండలం తీర్మలాపురం గ్రామంలో ఉన్న వినాయక మండపం దగ్గర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.జోగు శ్రీరాములు, జోగు కిరణ్, ఆకారపు అశోక్ సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వినాయక ఉత్సవా కంటి తెలిపింది.ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున భక్తులతో ఉత్సవ కమిటీ సభ్యులు జోగు వెంకటేష్,(రిపోర్టర్)చెట్టిపల్లి వెంకటయ్య, చెట్టిపల్లి వినోద్, కొమ్ము సాయి,చెట్టిపల్లి విజయ్,జోగు హరీష్ పాల్గొన్నారు.

# వినాయకుడికి 'చిరుమర్తి' ప్రత్యేక పూజలు.



**చిట్యాల సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

చిట్యాల మున్సిపాలిటీలోని పదవ వార్డులో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో బుధవారం ఆ వార్డు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బొబ్బల శివశంకర్ రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగలు యువకుల మధ్య సోదర భావాన్ని నెలకొల్పుతాయన్నారు. సామరస్య వాతావరణంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని యువకులంతా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం యువజన సంఘం ప్రతినిధులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు చిత్రగంటి ప్రవీణ్, యువశక్తి సంఘం ప్రెసిడెంట్ సిలివేరు పరమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి వెంకన్న, నాయకులు బోల్గురి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ చంద్రగ్రహణం కారణం గా శ్రీ మత్స్యగిరి ఆలయం మూసివేత

**వలిగొండ సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయం ఈ నెల వ తేదీ ఆదివారం సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భముగా ఆరోజు మద్యాహ్నం 12 గంటలకు స్వామివారికి నిత్యపూజలు, నివేదన పూర్తిచేసి ద్వార బంధనం చేసి మూసివేయబడునని, తిరిగి సోమవారం ఉదయం 6 గంటలకు సంప్రోక్షణ చేసి ఆలయం తెరువబడునని ఆలయ చైర్మన్ నరేష్ రెడ్డి కార్య నిర్వహణ అధికారి మోహన బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## గణేష్ నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదు

## ఎస్ఐ చలికంటి నరేష్



**గరిడేపల్లి,సెప్టెంబర్ 03,(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండల పరిసర ప్రాంతాల్లో ఇటీవల దొంగతనాలు జరుగుతున్నాయని,ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్ఐ చలికంటి నరేష్ కోరారు.ఇటీవల కాలంలో ఎల్బీనగర్ గ్రామంలో,హుజూర్నగర్ మండలంలోని గోపాలపురం,హుజూర్నగర్ పట్టణంలో దొంగతనాలు జరిగిన విషయం తెలిసిందే అన్నారు. ప్రజలందరూ అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 నెంబర్ కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.దొంగతనాలు ప్రధానంగా తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్నాయని తెలిపారు.ఎవరైనా ఇంటి నుండి ఇతర ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తే ముందుగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే ముందు ఇంట్లో బంగారం, వెండి ఆభరణాలు,డబ్బులు ఉంచవద్దని,బ్యాంకులో భద్రపరచుకోవాలని ఎస్సై కోరారు. ప్రజలందరూ వీలైతే తమ ఇంటి భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా దొంగతనాలను నివారించుకునే అవకాశం ఉంటుందన్నారు. దాచేపల్లి,మిర్యాలగూడ సూర్యాపేట ప్రాంతాల్లో కూడా దొంగలు తిరుగుతున్నట్లుగా సమాచారం ఉందని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని అనుమానస్పద వ్యక్తులను గమనిస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.గణేష్ నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదని,జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ నిబంధనలు అమల్లోకి వచ్చాయని తెలిపారు.ఎవరైనా డీజే లు ఏర్పాటు చేస్తే సంబంధిత యజమానులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.వారిపై కేసు నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.భక్తులు శాంతిభద్రతలను కాపాడే విధంగా పోలీసులకు సహకరించాలని,ప్రజా ప్రతినిధులు కూడా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని ఎస్ఐ నరేష్ కోరారు. సంబంధిత వివరాల కోసం గరిడేపల్లి పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# స్వేరో కోర్ ను బలోపేతం చేయడమే లక్ష్యం

## బాబు నాయక్ స్వేరో

**కోదాడ టౌన్,సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):**

కోదాడ,స్వేరో కోర్ ను బలోపేతం చేయడమే లక్ష్యం అని బాబు నాయక్ స్వేరో అన్నారు. స్వేరోస్ నెట్వర్క్ లో భాగమైన స్వేరో కోర్ ను బలోపేతం చేయడంలో భాగంగా రాష్ట్రవ్యాప్త పర్యటన నిర్వహిస్తున్న బాబు నాయక్ స్వేరో తన పర్యటనలో భాగంగా బుధవారం సూర్యాపేట జిల్లాకు రావడంతో స్వేరోస్ ఆయనను ఘనంగా ఆహ్వానించారు..ఈ సందర్భంగా కోదాడలో ఏర్పాటుచేసిన సమావేశంలో స్వేరోకోర్ ఫౌండర్ బాబు నాయక్ స్వేరో పాల్గొని స్వేరోకోర్ అనేది స్వేరో కార్ప్స్ ఏర్పాటు చేయడంలో భాగంగా ఏర్పాటుచేసిన విభాగం అని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువతి యువకులను స్వేరో కార్ప్స్ లో చేర్చి వారిని మంచి ఫిజికల్ ఫిట్నెస్ ఉన్నవారిగా ఆరోగ్యం పై అవగాహన కల్పించే కమాండర్లుగా మలచడమే లక్ష్యమని స్వేరోస్ సిద్ధాంతమైన అక్షరం, ఆరోగ్యం, ఆర్థికంలో ఒక భాగమైన ఆరోగ్యం అనేదాన్ని సమాజంలో ఒక ముఖ్యమైన అవసరంగా ప్రచారం చేయడంలో ఇది పనిచేస్తుందని అలాగే బలహీన వర్గాలను బలమైన వర్గాలుగా మలచడంలో దీని పాత్ర ముఖ్యమని వివరించారు.ఈ సందర్భంగా సూర్యాపేట స్వేరోస్ బాబు నాయక్ స్వేరో ను ఘనంగా సత్కరించారు..ఈ సందర్భంగా కొండపల్లి మనీ ని స్వేరోకోర్ సూర్యపేట జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కన్వీనర్ చెరుకుపల్లి కిరణ్, సీనియర్ స్వేరో చదపకు రవికుమార్, బొల్లికొండ వీరస్వామి, చదపంగు నాగార్జున, విజయనిర్మల, జ్యోతి రాణి, వీరస్వామి,మందా వెంకటేశ్వరులు తదితరులు పాల్గొన్నారు.





# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

## -మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు



**మునగాల సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండల కేంద్రంలోని నాయుడు బజారులో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, సామాజిక కార్యకర్త గంధం సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని, అన్నదానమే మహా ధానమని ఆయన అన్నారు. శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుడి విగ్రహ దాత వెంకటకృష్ణ దంపతులకు, అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తాటికొండ సురేష్ ,పసుపులేటి గోపి, సెట్టిగిరి, కుందూరు వీరభద్రం సీతారామయ్య, దండు మురళి, మహేష్, కాసర్ల రంగన్న, కాసర్ల అంజయ్య, మున్నూరు కాపు పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# పుతిన్, కిమ్‌తో జిన్‌పింగ్ భేటీ.. అమెరికాపై కుట్ర

**హైదరాబాద్,**

చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌లతో కలిసి జిన్‌పింగ్ అమెరికాకు వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. చైనా నిర్వహించిన భారీ సైనిక పరేడ్‌కు పుతిన్, కిమ్ హాజరుకావడంపై ట్రంప్ మండిపడ్డారు.బుధవారం నాడు ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. "అమెరికాకు వ్యతిరేకంగా మీరు కుట్ర పన్నుతున్నప్పుడు, వ్లాదిమిర్ పుతిన్, కిమ్ జోంగ్ ఉన్‌లకు దయచేసి నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయండి" అని ఆయన వ్యంగ్యంగా పోస్ట్ చేశారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో చైనా స్వాతంత్ర్యం కోసం అమెరికా సైనికులు తమ రక్తాన్ని ధారపోశారని, ఆ త్యాగాలను జిన్‌పింగ్ ప్రభుత్వం గౌరవిస్తుందో లేదో చూడాలని ప్రశ్నించారు. చైనా విజయం కోసం ఎందరో అమెరికన్లు ప్రాణాలర్పించారని, వారి ధైర్యసాహసాలను, త్యాగాలను చైనా గుర్తుంచుకోవాలని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు.రెండో ప్రపంచ యుద్ధం ముగిసి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా బుధవారం భారీ సైనిక కవాతును నిర్వహించింది. ఈ కార్యక్రమానికి రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తర కొరియా నేత కిమ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మఠంపల్లి సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో వెంకటాచారి కి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు పరిష్కారం చేయాలని ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో 51 జీవోను సవరించాలని ఒకటో తారీఖునే గ్రీన్ ఛానల్ ద్వారా ఇస్తానన్న కార్మికుల జీతాలు చెల్లించాలని గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేయాలని కార్మికులందరికీ ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లు వెంటనే నమోదు చేయాలని కార్మికులకు సంవత్సరానికి రెండు జతలు బట్టలు ఇవ్వాలని సబ్బులు బ్లౌజులు కొబ్బరి నూనె చెప్పులు టవల్స్ బ్లౌజులు వెంటనే చెల్లించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఈ సమావేశాల్లోనే



గ్రామపంచాయతీ కార్మికుల ఇచ్చిన హామీలు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ మండల కార్యదర్శి మైసయ్య గ్రామపంచాయతీ సిబ్బంది వీరాస్వామి,నాగయ్య,ప్రకాష్ రెడ్డి,వినోద్ తదితరుల పాల్గొన్నారు.

# యదేచ్ఛగా అక్రమ ఇసుక దందా....

### వానొచ్చిన వరదొచ్చిన ఆగని అక్రమ ఇసుక రవాణా.....

### ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇష్టారాజ్యంతో ఇసుక మాపియా...

### నిద్ర అవస్థలో అధికార యంత్రాంగం....

### అందిన కాడికి దోచుకుంటున్న అక్రమార్కులు.....

**మోతె సెప్టెంబర్ 3( ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా మోతె మండలం లో పాలేరు వాగు విస్తరించి ఉండటం తో అక్రమ ఇసుక రవాణాకు అడ్డు అదుపు లేకుండా పాలేరు వాగు నుండి ఇసుక రాత్రి పగలు తేడా లేకుండా చుట్టూ ప్రక్కల మండలాలకు మోతె మండలం లోకి అక్రమంగా తరలిస్తున్నారు. ఏటి పరివాహక ప్రాంతమైన ఊర్లగొండ, కూడలి, నర్సింహా పురం, రాయకుంట తండా గ్రామాలకు సంబంధిన కొంత మంది ఇసుక బకాసురులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రకృతి సహజ సంపద అయిన ఇసుక ను అక్రమంగా విక్రహిస్తూ ఇసుక వ్యాపారులు మైనింగ్ చట్టాలను తొంగలో తొక్కి స్థానిక మండల అధికారులకు కనుసైగలో అడ్డు అదుపు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా పట్టపగలే అక్రమంగా రవాణా సాగిస్తున్న అధికార యంత్రాంగం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు . అయినప్పటికీ అధికారులు మాత్రం ఏమాత్రం స్పందించడం లేదని పలు రకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా మైనింగ్ అధికారులు దృష్టి సాధించి ఇసుక అక్రమ వ్యాపారూలపై చర్యలు తీసుకోలని పలు గ్రామాల, రైతులు ప్రజలు కోరుతున్నారు.

